Regd No. H. 579 M. 3010

మా గ్రంథాలు

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్థవార జాతీయ పత్రిక

సంపుటము ౧౯ హైదరాబాదు దక్కన్ స్వభాను శ్రావణ బ॥ ౧౧ గురువారము సంచిక ౩౭

అయోలియన్ దీవులు అమెరికనుల వశమగుట

జర్మనీని ఓడించిన తర్వాత జపాను పాటు

సిసిలీ

సిసిలీయందు ప్రవేశమందు అయోలియన్ దీవు లనబడువాటిలో చేరిన ముఖ్యములైన రెండుదీవులు, లిపారి, స్ట్రాంబోలి — అనునవి ఆగస్టు ౧౭వ తేదీన అమెరికను యుద్ధనౌకలనుండి దిగిన ఒక సేనకులొంగిపోయినవి. ఈ దీవులు ఇటలీ పశ్చిమ సముద్రతీర భాగమునకు సుమారు ౨౦ మైళ్ళ దూరములో నున్నవి.

ఇపుడు బ్రిటిషువారి యొక్కయు అమెరికను లయొక్కయు నౌకలనుండియు విమానములనుండియు మధ్యధరాసముద్రమందు సిసిలీ ఉత్తరమున నున్న ఇటలీ దక్షిణాగ్రభాగమునందును రైలుబాటలు మున్నగు బాటలను ఏమరుపాటు గాని తమ వశమునకుంచుకొనగలుగుటకు వారల వశము లో ఉండవలసినట్టి ముఖ్యపట్టణములపై దెబ్బలు వేయబడుచున్నవి. [illegible]

[illegible]

ఈ యుద్ధమునకు సంబంధించిన సైనిక విషయము లనుగూర్చియేగాక యుద్ధానంతర కాలపు రాజకీయ సమస్యలను గురించికూడ చర్చించిరట, ఇరువురును కొన్ని స్థూలనిర్ణయములను చేసి, వాటిననుసరించిన సూక్ష్మాంగములను, అమెరికను, బ్రిటిషు సైనికాధికారులు కనడాలోని క్విబెకులో కలిసి నిర్ణయించి తమకు తెలియజేయునట్లు ఏర్పాటు చేసిరి. ఈ అధికారులు ఏమినిర్ణయించినది ప్రకటించబడలేదు. వారలతో కలిసి ఆలోచించినట్టి ఒక అధికారి ముందుగా హిట్లరుపనిని వదలించినతర్వాత జపానును ఓడించుటకు బ్రిటను తనబలమునంతయు వినియోగించగలదని తెలిపెను. తక్కినసనిర్ణయములు ఆచరణలో తెలియగలవనినాడు.

రూజ్వెల్టుగారు ఆగస్టు ౧౭ తేదీన క్విబెకున చేరిరి. బ్రిటిషువిదేశాంగమంత్రి ఈడెన్ గారు ఆగస్టు ౧౯ తేదీన క్విబెకుచేరి చర్చిలుగారితో ఆలోచించిరి. బ్రిటిషుపక్షమున ఈడెన్ గారును, అమెరికా సంయుక్తరాష్ట్రపక్షమున కార్డెల్ హల్ గారును రష్యా రూపమును చర్చిలు, రూజ్వెల్టుగారలు అభినయించు నిర్ణయములను స్టాలినుగారికి వివరించునట్లు ఏర్పాటు చేయబడినదట. చర్చిల్, రూజ్వెల్టుగారలతో కలిసి ఆలోచించుటకై స్టాలినుగారిని పిలిచినట్లును, కానివారు [illegible]

[illegible]

దేనుల అల్లరులు

డెన్మార్కుప్రజలలో జాతీయాభిమానులు వారల ప్రదేశమును ఆక్రమించియున్న జర్మనుమిలిటరీ అధికారులను చంపుట, [illegible] చిక్కులనుకలిగించుట మున్నగుకార్యములను అధికముగా చేయుచున్నారు. జర్మనుమిలిటరీ అధికారులు కఠినచర్యగైకొనెదమని కపటవాగ్దానము చేసినారు. లండనునగరములో ఇపుడు ప్రవాసితులై యున్న డేనులరాజు క్రిస్టియన్ గారు ప్రజలు సహింపవలెనని సందేశమునిచ్చినారు. వారు డెన్మార్కులో నాజీలతో కలిసి [illegible] అనుకొనుచున్నారు.

పర్యాలో జర్మనులకుట్రలు

[illegible]

ప్రకటన

౨౫ రూపాయల బహుమానము.

నా కొమారుడు వేలిరెడ్డి గోపయ్య వయస్సు ౨౫ సంవత్సరములు రెండుపూటలు ఆకుపచ్చ [illegible] ఆమ్మతల్లిమచ్చలు చెవులకు బంగారు పోగులు కలవు. మూగి చెవుడుగలవాడు నేటికి ౧౦ రోజులనుంచి కనుపడకుండా యెక్కడనో పోయినాడు. [illegible] తెలిపిన యెడల కృతజ్ఞతపూర్వకముగా ఖర్చులు భరించి పై బహుమానముకూడ యిచ్చెదము.

పత్తా: వేలిరెడ్డి అచ్చయ్య [illegible] నల్లగొండ — నైజాం

పసిఫిక్ ప్రదేశము

[illegible]

బర్మా

[illegible]

చైనా

[illegible]

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర శ్రావణ బ॥ ౧౧ గురువారము

వతనుదారుల కష్టాలు

హైదరాబాదు రాష్ట్రములో పటేలు పట్వారీలకు స్కేలు అనుపద్ధతి ఏర్పాటైయున్నది. కాని అది పాతకాలమునాటిది. మూడు రూపాయిలకు పల్లా పునాసగింజలు దొరికిననాటి ఏర్పాటుఅది. ౧౯ మాలలో వారికి "అఫసర్లు"అని ఇటీవలనే ఒక ప్రభుత్వ ప్రకటనలో కనబడెను. అట్టి అఫసర్లకిట్టి గతిపట్టిందే పాపం! వతన్‌దారులు సర్కారీ ఉద్యోగులుగా పరిగణింపబడుతారుఅని హైదరాబాదులో సత్యాగ్రహం చెలరేగినకాలములో గ్రామాధికారుల దర్జా హెచ్చింపబడెను. కాని జీతం?, అది అడుగవద్దండి! సగటున ప్రతి పటేలుకు నెలకు నాలుగురూపాయిలు పట్వారీకి ఎనిమిదిరూపాయిలు జీతము గిట్టుబాటు అగుచున్నది! అంటే ఒక బిల్లజవాను (చప్రాసీ) జీతములో మూడవభాగమన్నమాట! కాని వారు గ్రామ అఫసర్లు! భరంభారీ పిలారాఖాలీ!!

బ్రిటిషిండియాలోకూడా వతన్‌దారులకుభారీపేరుపెట్టినారు. వారు గ్రామ మునిసిఫులు! గ్రామమేజిస్ట్రేటులు!! ఆమహామహులకు "దక్షిణ"కరణాలకు ప్రతివానికి నెలకు ౧౫ రూపాయిలు కల్లారు జలాలిచ్చుచున్నారు. మరియు ఇటీవలనే మైసూరు సంస్థానములో పటేలు పట్వారీల స్కేలులో ఎక్కువచేసినారు.

ఈరాష్ట్రములోను పటేలు పట్వారీలు అక్కడక్కడ సన్నని గొంతుతో మెత్తని స్వరముతో మేము చప్రాసీలకంటె అధ్వాన్నమైనవారమా? మాకు న్యాయము కనుపున్నదికదా? మా స్కేళ్లు ఎక్కువచేయరాదాఅనిఅడుగుతున్నారు. వారికోరిక ఏముప్పైయేండ్లనాడే నెరవేర్చవలసియుండెను. కూటికిలేక కలకత్తా వీధులలో దినమూ డజన్లకొలది (మనకు తెలియవచ్చినలెక్కప్రకారము) రాలి చచ్చుచున్న యీకాలములో వతన్‌దారులు ఎక్కువజీతాలను అడుగుచున్నారుకదా దానిలో న్యాయములేదని ఎవరైనాఅంటారా? అనేవారుకూడా లేకుండా ఉంటారా? ఏమయ్యా మీకు కడుపునిండకుంటే రాజీనామా పెట్టిపోండి అని అంటే దానికి వతన్‌దారులు సిద్ధముగా లేరన్నదికూడా నిజమే. చూచినారా, వారు తృప్తిపడినారు కనుకనే రాజీనామాపెట్టుమంటే పెట్టరు పైగా విశ్వాసతుకగాను సూత్రప్రాయం స్త్రీ స్థిరపడుకొనుచున్నారు. అని వాదించువారున్నారు. గిట్టుబాటుకానప్పుడు వారెందుకు నౌకరీలు వదలుకోరు వారికి వంశపారంపర్యంగావచ్చినఆస్తి అది. జాగీర్లు గిట్టుబాటుకాకుంటే ఎందుకు వదలుకోరు. ఇనాములు బీళ్లయితే ఎందుకు పట్టాగామార్చుకొని అమ్ముకోరు అందరికిన్ని ఉండేకోరికనే వతన్‌దారులకున్నూ ఉంది. గ్రామములో పటేలుపట్వారీలుంటే కాస్తనా న్యాయ. చిల్లరపనులు సాగిపోతావని వారు వదలుకోరు. వారు వదలుకుంటే ఇంకొకరు వస్తారు. వారికి నష్టం కలిగించవచ్చును. మాల్గుజారీ ఖానూనులో చాలాలోపాలున్నవి. అందుచేత రైతులకు బాధలు కలుగును. ఆలోపాలనుంచి పటేలుపట్వారీలున్నూ లాభాలు పొందుచున్నారు. మనరాష్ట్రములో రుసుములెందుకిచ్చుచున్నారు. పనిచేయునివారికిచ్చుచున్నారు కదా. అదెందుకు ప్రభుత్వమువారు ఆపివేయరు. వాటిని ఆపనప్పుడు కష్టం చేసే పటేలు పట్వారీలకు జీతములు హెచ్చుచేయుండయ్యా అంటే న్యాయంగా ఉంటుందా? పైగా పటేలుపట్వారీలు చప్రాసీలు మొదలుకొని శ్రీమంతులైన మంత్రిశేఖరులవరకున్నూ చాకిరీ చేసేవారుకదా. జమాబందీకాలములో తహసీలులో ఒంటికాలిమీద నౌకరీచేయుదురు. గిర్దావరు గ్రామానికివస్తే వారికి కాళ్ళుచుట్టూ పారాడిపాదసేవ చేసేది వతన్‌దారులేకదా. తప్పితే మోతర్. మరీ ఎక్కువసిబ్బ్లి భేబర్తరఫ్అయ్యేది వారేకదా! ఇకవారి దస్త్రాలసంఖ్య విన్నారా? ముప్పైమూడు రిజిస్టర్లు వ్రాయవలెను. వాటికన్నిటికిని రూళ్లు కొట్టవలెను. వాటినిండా చెడవ్రాయవలెను. వాటిలో తప్పులుంటే జుర్మానా మోతర్! అన్నీయిట్లుండగా యీరెండేండ్లనుండి వారిలో కొందరు నెలచందాలుగూడ ఇచ్చుకొంటున్నారుకదా. పైగా అప్పుడప్పుడు నాటకాలు సర్కసులు వస్తే వాటికి టిక్కెట్లు కమిషన్‌లేకుండా అమ్మించుచున్నారుకదా! ఇన్నికష్టాలను భరించుచూ అరవచాకిరీ చేయుచున్న వతన్‌దార్లపై ప్రభుత్వమువారు కనికరించి వారికేని గౌరవ ముండునట్లును, వారు గ్రామము మీదబడి లంచాలుతినుటకు ఉల్లాసములేనట్లును, స్కేలును మూడంతలవరకు పెంచి వారికి జీవనాధారము కలుగునట్లును చేయవలెనని సూచించుచున్నాము. ప్రతి తాలూకాలో వతన్‌దారుల సంఘాలుండవలెననియు వారు తమ న్యాయముగుహక్కులను కాపాడుకొనుటకై సంఘీభావము పొందవలెనని మేము పలుమారు సూచించినాము. అడుగనిది అమ్మైనా పెట్టదు. ప్రభుత్వమున్నూ అంతే వారికి తెలియదా?

మస్థాం మహాయొద్దీన్‌గారి [illegible] అభియోగములో హైదరాబాదు హైకోర్టులో విచారణ పూర్తియయినది. ౨౧ మహాయునాడు న్యాయమూర్తిగారు తీర్పు వినిపింపనున్నారు.

…

౨౦-౮-౪౩నాడు ఆఫ్జల్‌గంజ [illegible] శ్రీ బాలసరస్వతీ [illegible] శ్రీ కృష్ణమాచార్యులు, శ్రీ కానూరు సుగుణ [illegible] సూర్యనారాయణశాస్త్రిగారు, [illegible] శ్రీ [illegible] కృష్ణాచార్యులు [illegible] మొనర్చిరి.

[illegible] కాలక్షేప [illegible]

నరేంద్రజీ అరెస్టు

పండిత నరేంద్రజీ గారిని ౧౬ మొహరునాడు హైదరాబాదుపోలీసువారు అరెస్టుచేసిరి. వారి అరెస్టు వార్తను అంతర్జాతీయఆర్యసమాజీయులకున్నూ తెలుపబడినది. ఆర్యసమాజమువారుముందుకార్యమును నిర్ణయించువరకు అందరున్నూశాంతముగానుండవలెనని సమాజమువారు ప్రకటించియున్నారు.

వారుకొంతకాలముక్రిందట గుల్బర్గాలో నుపన్యసించియుండిరట. ఆయుపన్యాసములో నేరము గా పరిగణింపబడదగిన విషయాలుండినందున వారిని పోలీసువారు అరెస్టుచేయుదలని యుండిరట. గుల్బర్గాపోలీసువారు పట్నమురాగా కొత్వాలీపోలీసువారు సహాయపడి అరెస్టుచేసిరి. ఎంబనే నరేంద్రజీగారు ౨౦౦౦రూ॥ జమానతుపై స్వేచ్ఛపొందినారు. కేసువిచారణయింకను [illegible].

హార్షీబహాదూర్ ఖాన్ గారు రాసల్పిండినుండి తమయొక్కయు తమ బేగంగారియొక్కయు క్షేమాలను తంతీద్వారా హైదరాబాదులో తమమిత్రులకు తెలిపినారు. అచ్చటనుండి [illegible] చేసే అచ్చటినుండి హైదరాబాదునకు విచ్చేయుదుమని తెలిపినారు.

… …

ఆదివారమునాడు రాజాబహద్దరు వెంకట రామారెడ్డిగారి జన్మదినోత్సవమును హైదరాబాదు సుల్తాన్‌బజారు సొల్జరీగువారుచేసిరి. కృష్ణస్వామిముదిరాజ్‌గారు అధ్యక్షతవహించిరి.

… …

శ్రీమతి జ్ఞానకుమారీహెడాగారు హైదరాబాదురాష్ట్రములోని నిర్బంధితులను, రాజకీయఖైదీలను విచారించుకొనుటకు వారిఆరోగ్యము, కష్టసౌకర్యము, ఇబ్బందులుతొలగించుట వారిమొరలను వినుట, ఇవన్నిటాలించుటకు పరియగు ఒకవిచారణయుండవలెననియు, అట్టివారికుటుంబాలకు సహాయముచేయవలెననియు, హోంసెక్రటరీవంటి అధికారివారిని పలుమారు తిని విచారించవలెననియు, నిర్బంధితులకు ఖైదీలకు అన్నము పాలు మొదలైన విచాలాతక్కువగా ఇచ్చుచున్నారనియు, వారిని దొంగతనము ఖూనీలుచేసిన నైతికాపరాధులతోసమానముగా చూచుచున్నారనియు, ఆదిసూచకనియు ప్రభుత్వమువారికి తెలుపుచూ నొకవినతిపత్ర మంపినారు.

… …

అనుమానించుచో ఇక [illegible] నెలకంత విద్యుచ్ఛక్తి ఒక్కొక్కయింటిలో వాడినది లెక్కవేసినారట. దానికంటే కొంతతక్కువగా నిర్ణయించి ఇంతలో ఇంటింటికి హైదరాబాదు నగరములో విద్యుచ్ఛక్తి రేషన్ చేయనున్నారని వినుచున్నాము.

* *

మహారాజశ్రీ పాపిశ్రీ కన్యాగురుకులాలలో సోమవారంనాటిమంత్రము రాజాబహద్దరు వేంకటరామారెడ్డిగారి జన్మదినోత్సవమునుచేసిరి ఆదివారమునాడు సాయంత్రము నాంపల్లివేణుగోపాలాంధ్రభాషానిలయములో సాంఘిక శ్రీనివాసశాస్త్రిగారు భగవద్గీతాసందేశమునుగూర్చి [illegible]కాలము చక్కని యుపన్యాసమును చేసిరి.

* *

ఈక్రింది రాజకీయనిర్బంధితులు హైదరాబాదు సెంట్రల్ జెయిలునుండి మంగళవారము సాయంత్రము వదలివేయబడిరి. హరిశ్చంద్ర హెడా, అచ్యుతరావుదేశపాండే, రాఘవేంద్రరావుదీవాన్, హీరాలాల్ మోటీకా, సైగాంకర్, కృష్ణాడోషి, నారాయణరావు పవార్ గారలు.

* *

హైదరాబాదు పట్నములోనికి చుట్టుపట్టుకు లేలు రావడంచేత అందరును కలరా వ్యాపించియున్నది. కావునప్రజలు నీటినికాచి త్రాగవలెను. పాలను బాగాకాచవలెను. ఈగలుభోజనముపై వ్రాలనీయరాదు. సర్కారి ఆసుపత్రులలో ఉచితముగా టీకాలు వేయబడును.

* *

హైదరాబాదు సుల్తాన్‌బజారులో [illegible] ఆర్యసమాజ [illegible] ౨౨-౮-౪౩ [illegible] ఆమ్మ [illegible] యుంచబడినారు.

౧౭-౮-౪౩న సోమవారము మహాశివరాత్రి [illegible] శ్రీ శ్రీ రాజాబహద్దరు వెంకటరామారెడ్డి [illegible] జన్మదినోత్సవము [illegible] సభకు శ్రీ శ్రీ [illegible] అధ్యక్షతవహించిరి. శ్రీ [illegible] వైష్ణవ [illegible] శ్రీ [illegible] శ్రీ [illegible] నాగరిక.

భూలోకములో అత్యధికవేతనముపొందే అధికారి

మహద్భక్తులలో ముఖ్యశక్తి

ఇండియా వైస్రాయి విశిష్టత

ఎందరినో ఈసంవత్సరం వైస్రాయిలకుటకు ఇంగ్లాండులో ప్రాధేయపడినా ఎవ్వరున్నూ ఒప్పుకోలేదనిఅంటారు ఇదేమిచిత్రము!అని ప్రశ్నించుచూ హార్వీడేఅనువారు ఒక ఇంగ్లండు పత్రికలో ఇట్లువ్రాసినారు.

బ్రిటిషుసామ్రాజ్యములో ఏఉద్యోగికిన్ని వైస్రాయికిచ్చినంత జీతమిచ్చుటకాని అపదవికుండే బాధ్యతలు దేనికిన్ని లేవు. వైస్రాయిగాపోయేవారు ప్రభువులేనాడుగా (లార్డుగా)నుండవలెను. పాత లార్డుకాకపోతే ఇంగ్లండురాజుగారు నిరాటంకమైన వానిని కొత్త లార్డుగాచేసివేస్తారు. మిస్టర్ వుడ్ అను వానిని లార్డుఇర్విన్ గాచేసి ఇండియా వైస్రాయిగా పంపలేదా.

వైస్రాయికి సంవత్సరానికి ౨౦వేలపౌండ్లజీతం ఇస్తారు అతని ప్రయాణాలు, దౌరాలు, ఖర్చులు, మొదలైనఖర్చులన్ని సర్కారుచేయును ప్రత్యేక వ్యయమంతే వ్యయముచేయుచుండును. ఆయన ఖర్చులపైచేసేఖర్చులు ఏడేటలక్షలవ్యయముతో కూడినట్టివి. రాజాలకు, మహారాజాలకు, నవాబులకు కోటీశ్వరులకు వారుని [illegible] వెను. వారు వైస్రాయికి ఇచ్చియుంటారుకదా. అనుగుణంగను వారి వ్యవలసియుండును. రాజాలు నవాబు వైస్రాయిగారు వారిసంస్థానాలకు వచ్చినప్పుడు ఒక్కొక్క ప్రదర్శనాలపై (మంకుసామానులు కాల్చుటపై) ఒక్కొక్కరు ౧౦ వేలపౌనులను ఖర్చుపెట్టుదురు, మరియుషికారీగాను ౩౦ వేల పౌనులవరకు వ్యయముచేయుదురు అట్టి [illegible] ఢిల్లీకి వచ్చినప్పుడు [illegible] వైస్రాయినిందుచేయు [illegible] ఆచారమున్నది. ఢిల్లీకి ఏయూరుకుపోయినా వచ్చినాసరే పెద్దఢిల్లీకి వెళ్లినాసరే ఒకప్రాంట వైస్రాయిభవనములో [illegible] నెలలోనే ౨౫౦౦ అతిథులకునేను భోజనపెట్టితిని వారినినేను పూర్తిగా జ్ఞాపకముంచుకొనలేను. అంతెకుముందు నెలలో ౧౧౧౫ పౌండ్లు [బాంకీనవ్విమించిన వెలగలసారా] సీసాలు అతిథులకు [illegible] అను కర్జన్ వైస్రాయి వ్రాసియుండెను.

వైస్రాయిచుట్టూ సూర్యకాంతి [illegible] ఇంతసంపదఉన్నా మొత్తంహిందూస్థానంలో ఏకాంతపు మనిషియుండకపోదు. వారు అటుతిరిగి ఇటుతిరిగి ఒకసారి ఢిల్లీవారిపైపట్టణముచుట్టు అపట్టనొకరువెంబడి కాపలాదారు సంపూర్ణముగా ఉండుచుండును. వారుదిన్నురక్షకులుగా పట్టుకొని పోతారు. ఉదకపుజల్లు పుస్తకం పట్టుకున్నా వారి పైకనేదృష్టిపారించియుండే నౌకర్లు పిల్లగాలనిపించి దానినినాజూకుగా లాగుకొందురు ఎంతటి పరిపాలనానిపుణుడైనా హిందూస్థానములో ఎవ్వరు చూడకుండా ఏకాంతముగా విహారంచేయగలుగుతాడు వైస్రాయికట్టి అవకాశం మెన్నడున్నూ లేదు ఎనిమిదిమంది అయునపైకన్నువేసి సూరము నుండి గమనించుచూ ఉంటారు.

ఢిల్లీలోనివైస్రాయిగారి భవనరాజము ఒక "ఇంద్రసభ"గానుండును అందు ౩౪౦ గదులున్నవి. ఒకటిన్నరమైలు పొడుపుగల వరాండాలున్నవి. వైస్రాయి అందు నెలపర్యంతము తిరిగినా చూడదగినవి ఎరేఫ ఇనా చిక్కులురావాలిఅని అనుకుంటాడు. వైస్రాయిని ఇంగ్లాండు ప్రధానమంత్రి ఏర్పాటుచేస్తారని అనుకొంటారు కొన్నిసమయములలో ప్రధానమంత్రిలేక ఇండియామంత్రి గట్టిగా పట్టుపట్టుతారు వ్రాసియుండిరి. వైస్రాయిగా పంపవలెనని ఎవ్వరురాజుకోరినాడు కాదు. కూడదనివార్లీమంత్రిఅన్నాడు మంత్రిఅయ్యేగలిగెను మాన్నా ఇమంత్రిలనాన్ని వైస్రాయి చేయగోరెను జార్జిరాజుగారు ఎల్గిన్గున్నసే ఏర్పాటుచేసినారు. వైస్రాయిఎవ్వండైనంటాసను నిర్ణయంలేదు. డక్టె హెడ్‌స్టింగ్స్ కాలమునాటినుండి వైస్రాయికింగ్లాండుకాలం అంటే వారాప్రాముఖ్యంగా అధికారాలున్నవి. అందుచేతనే వైస్రాయి ఇప్పుడున్నూ ప్రాణాపాయముండును ఆ స్టుబిటిట్ వారెప్పుడున్నూ రక్షించుతూఉంటారు. అయితే అధికారాలు లేవు ఇంగ్లండుమంత్రివర్గము చేతికీలుబొమ్మలని అనుకొంటారు. అయితే అదియెట్లు ఆరాలక మేరతను అమలుపరచు మంత్రిసభను, తన శాసనసభలను నిరాకరించి స్వతంత్రముగా నాచరించుకొనగల శక్తికలవారికి వారే మాపి యుగ్గాలను కవర్నరులను సామంతములలో సాధింపగలడు. బిరుదులియ్యగలడు. పొగడ్తలియ్యగలడు ఏదైనా రాజ్యాలతో సంధిచేసుకొనగలడు.

అంతెక్కడికిపోయిన ఒక దర్బారునుంచి వెనుదిరుగుటపోవుచు అతిథిని పంపుచున్నా పనిచేయుచుండు ఎప్పుడునా ముందుచూపుకొనియు మరుగుదర్బార్ ప్రదర్శనలలో ఒక వైస్రాయి వెంట పదిమంది [illegible] యున్నారట అతిథికొసంవచ్చి వారిని తొక్కించవలెనట! ఇట్టివ్యక్తి హిందూస్థానమును పరిపాలించుచున్నాడు.

బొంబాయి

(శ్రావణీమహోత్సవము)

(స్వ. వి.)

౧౫-౮-౪౩ ఆదివారము పద్మశాలీయుల యువకసంఘమువారు దాదర్ పోర్తుగీసు చర్చిబంగాలీయ హ్యూమన్ హాల్‌లో యజ్ఞోపవీత ధారణోత్సవం (ఉపాకర్మ, పచ్చనితోరణములు పుష్పాలంకారములతో శృంగారించిరి. వైదికధర్మనీతివాక్యములతో [illegible] ఓంకారధ్వజారోహణ శ్రీమాన్ గంగ్రీశుపిరయ్యా పద్మశాలీయువకసంఘ అధ్యక్షులుగారి కరకములతో జరిపిరి గణపతిహోమము శ్రీ-శి స్వామిగారివల్ల జరుపబడెను. అధ్యక్షపీఠమును [illegible] స్వీకరించి [illegible] శ్రీశ్రీ స్వామిగారి [illegible] ఉపాకర్మను [illegible] గారు [illegible] కర్మ [illegible] జెప్పిరి.

శ్రీమాన్ డి.వి.స్వామిగారు మరియు [illegible] ఉత్సవములో [illegible] కర్మ [illegible] విపులముగా బోధించిరి.

శ్రీ స్వామిగారు [illegible] సాహిత్యమునకు [illegible] నారు [illegible] నాలుగు [illegible]

అధికార దుర్వినియోగము

మేజిస్ట్రేటు చర్యనుగురించి బొంబాయి హైకోర్టు విమర్శ

బొంబాయి, ఆగష్టు౦

బొంబాయిహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి యు, న్యాయమూర్తి రాజాధ్యక్షగారును న్యాయస్థానమునారివిచారణ [illegible] జెయిలో నుండబడియున్న [illegible] గోవిందలాల్ నాథ [illegible] అనువారలు [illegible] నిర్బంధములోనుండినారో విచారించవలెనని సమర్పించుకొనబడినదరఖాస్తు విషయములో తీర్పుచెప్పుచ [illegible]

నిజాంరాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు

ఓరుగల్లు ఉపసమితిస్థాపన

(స్వ-వి) హనుమకొండ శ్రావణ ౩౦

నేడు సాయంకాలము ఓరుగల్లు లక్ష్మీ నివాసము ఆంధ్రపాఠశాలయందు పరిషత్తు యొక్క స్థానిక సభ్యుల సమావేశము, శ్రీ గార్లపాటి రాఘవరెడ్డిగారి యధ్యక్షత క్రింద జరిగెను. సభ్యులను సాహిత్యాభిమానులు చాలామంది సభకు విచ్చేసిరి. స్థానిక సమితికి యీ క్రింది అధికారవర్గము సంవత్సరము పని చేయుటకు ఎన్నుకొనబడెను.

అధ్యక్షులు: శ్రీ చాగంటి భాస్కరలింగశాస్త్రిగారు, ఉపాధ్యక్షులు: ప్రతాపం రాఘవాచార్యులుగారు, సంయుక్త కార్యదర్శులు: కొప్పోజ నారాయణరావుగారు, కొండపెల్లి అంజయ్యగారు, కోశాధ్యక్షులు: వడ్లూరు శంకరలింగంగారు.

సదాశివపేట వేదసప్తాహము

(స్వ-వి) ౧౯-౮-౧౯౪౩

ఇక్కడ తా ౧౨-౮-౪౩ నుండి ౧౮-౮-౪౩ వ ర్యంతము బజారులో శివపూర్ గారి భవనమువారి ఆవరణలో స్థానిక ఆర్యసమాజము వారిచే వేదసప్తాహము జరిగెను. అందు శ్రీ పం. మనోహర్‌లాలు శ్రీ పం. రుద్రదేవు గారలు భాషణ వేదపఠన మొదలగునవి అత్యుత్తమ రీత్యా ప్రచారము చేసిరి. శ్రీ ప్రేమచందుగారు వీరరసభరితమైన భజనలు మనోహరంగా ప్రతినిత్యం పాడి వైదిక ధర్మమహత్వములు చెప్పిరి. శ్రీ పం. మనోహర్‌లాలుగారు మన ప్రాచీన ద్విజత్వము మరి బ్రాహ్మణత్వమెట్టిది, ఇప్పుడు అట్టి వైజస్థితిలో వచ్చినందుకు కారణాలు మరి ప్రస్తుత కాలమునుసరించి ఐక్యత ముఖ్యమని ఎట్టిదని వివరించి అనేక విషయములను గురించి ప్రామాణికరించి మరి ఐతిహాసికమగు మహాత్మ్యమును చెప్పి గంభీర భాషణములు గావించిరి. శ్రీ పం. రుద్రదేవుగారు స్వచ్ఛాంధ్రభాషలో వైదికధర్మకార్యములపై వేదమంత్రముల అర్థము చెప్పిరి.

బిజ్వారం (తా॥ కొల్లిజాగీర్)

(ఉ-వి) ౨౧ షెహరు సన్ ౧౩౫౨ ఫ.

ఆరుద్ర కార్తెలో కొంతవర్షము పడి చెర్వులో మూడుగజముల వరకు నీళ్లు వచ్చియుండెను. గిర్దావరు సా॥ మరియు పటేలు పట్వారీలు మోసంపై నీళ్లు వచ్చియున్నవి సాలింనారులు తరి సేద్యము చేసుకొనవలె నన్నలు కాఅంచేస్తామని అప్పుడు రైతులు కూడ అదే ప్రకారం భూములన్ని తరి సేద్యము చేసినారు. ఆరుద్ర కార్తె తరువాత యింతవరకు వర్షము లేదు. పునాస పైరుసాలిం మాడిపోతున్నవి చెర్వులో నీళ్లు కూడ అయిపోయే సమయము వచ్చినది. మొలకలకు సరిగా నీరు లభించుట లేదు యింతలో వర్షము పడనట్లు అయితే ఆ మొలకలు ఎండిపోగలవు, పశువులకు ఆహారములో పచ్చిక దొరకుట లేదు.

రాయలసీమ క్షామనిధి

(ఓ-వి) వరంగల్లు, ౧౭-౮-౪౩

యువకులచే వసూలు జేయబడిన విరాళాలు హలి రుజువరాలు

ఈవిషయములో నింతింతియనరాని కష్టపడి ఈ వసూలు చేసిన దేశసేవకుల పేరులు ప్రకటించుట అప్రకృతము కాదని తలంచెదను! ౧ శివశంకర విలాసు ప్రొప్రైటరు రామయ్యర్ గారు, ౨ మస్ శ్రీ రాములు నాయుడు గారు, ౩ పిచ్చయ్య (చింతలపాటి సుబ్బయ్య సన్సు కుమాస్తా) గారు, ౪ శివపురం రామలింగంగారు, ౫ నాగభూషణంగారు, ౬ మల్లిపాం సుందరరాజుగార్లు,

ఈ యువవారే ముఖ్యముగా ప్రోత్సాహకారులై కృషి చేసినవారని వినియున్నము.

కరీమాబాద ఆంధ్రగ్రంథాలయము. ద్వితీయ వార్షికోత్సవము.

సాయంత్రము మధ్యాహ్న నిరోధక సంఘముతో ఈ ఆంధ్రగ్రంథాలయ అధ్యక్షులైన శ్రీయుత ఉభయభాషాప్రవీణ గార్లపాటి రాఘవరెడ్డిగారిని ఆహ్వానించిరి. గ్రంథాలయమువలన లాభములు పెక్కు అనేకోపన్యాసములు జరిగినవి. గ్రంథాలయము స్థాపించినది మొదలు వనం వెంకటయ్య కార్యదర్శిగారు, సహాయ కార్యదర్శి, కనుమూనస్వామిగారు చాలా ద్రవ్యము ఖర్చుపెట్టి వెలగల పుస్తకములు కొని గ్రంథాలయమునకిచ్చిరి. కార్యదర్శి వెంకటయ్యగారు తమ స్వంత గృహము కిరాయి లేకుండ ఇచ్చిరి. తెలుగుపత్రములు గ్రంథాలయములో గుమాస్తా నాగరి గ్రంథాలయము పెట్టుటకు అనుమతి వెంకటయ్యగారు కార్యదర్శిగారు, స్వంతముగా ఖర్చు లుపెట్టిరి ౯౦౦ పుస్తకములు గ్రంథాలయములో యున్నవి. పత్రికలు కొద్దిగా వచ్చున్నవి

ని॥ రా॥ ఆంధ్రమహాసభ

పాలేరుపట్టి కమిటీ కార్యవర్గ తీర్మానములు

నేలకొండపల్లి, ౧౭-౧౧-౧౯౪౩ తేదీ సాయంత్రము నేలకొండపల్లి యందు పాలేరుపట్టి కమిటీ కార్యనిర్వాహక సమావేశము శ్రీ యుతు మంత్రిప్రెగడ తిరుపతయ్యగారి అధ్యక్షతన సమావేశమై ప్రాతినిధ్యము లను గురించిన తీర్మానములు గావించబడెను. అందు ముఖ్యమైన తీర్మానములు యీ దిగువనున్నవి.

౧. గతసంవత్సరము పాలేరు ప్రాంతములో వర్షాభావము వలన మక్కి నష్టములో పడినవారి భూములకు ప్రభుత్వము ద్వారా పరిశీలించినారు. అప్పు మొదలైన వ్యయప్రయాసల కోర్చి ఇతర ప్రాంతముల నుంచి నారు కొని తెచ్చి సేద్యము చేసినను ఆకాలములో సేద్యము చేయబడినందు పూర్తి పంటలు ఫలించక రైతులు నష్టముల పాలైరి. ఇదిఇట్లుండ సేద్యము కానిభూములు అకారణముగా పడావున్నవనే నెపమున మూడు రెట్లు ఎక్కువ పన్ను ఇంటిగట్టినారు, ఇంకనూ కొద్ది మొత్తము చెల్లించబడినవి. మిగతా ౩౫ మురాఫాలు చేయబడినందున నిల్పి యుంచబడినవి. మురాఫాలు విచారణలో నున్నవి. ప్రభుత్వమువారు సల్పుచున్న అధిక ఆహారోత్పత్తి ప్రచారము ద్విగుణముగా ఫలింపవలయునన్న, రైతులను సంవిధానముల, గోరుచున్నది. అధిక వ్యవసాయ ముఖ్యాంశ పెట్టుబడులను అంచ చేసి, రైతులను ప్రోత్సహించుట ద్వారా ప్రస్తుతము దేశములో ఏర్పడిన ఆహార క్లిష్టపరిస్థితులను పరిష్కరించవలసిన యీ సమయమున పైవిధముగా రైతులపై పన్నుభారము మోపబడిన మొదటనుంచియే ఆర్థిక విస్తుభారముతో క్రుంగిపోవుచున్న రైతులు పూర్తిగా తమపై ఇంకా తీవ్ర విషమ పరిస్థితుల పాలుకావలసివచ్చెదరు. ఇట్టి పరిస్థితులలో వైఫల్యము మిగిలేదు. ఆహారసమస్య దేశమున మున్నగు ప్రధాన సమస్యలు అధిక ఆహారోత్పత్తి మీదనే ఆధారపడి యున్నందున యీ విషమ సమస్యాపరిష్కారమునిమిత్తమై రైతులపైని భారములను తొలగించి, ప్రోత్సహించుట ప్రభుత్వముయొక్క ముఖ్య కర్తవ్యము కావున పై విషయములను దృష్టి యందుంచుకొని ౫౦ ఫసలి పాలేరుప్రాంతపు రైతులపై మోపిన పన్నుభారమును తొలగించవలసినదిగా యీ కమిటీవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

న్యాయమైన కోర్కెలను అంగీకరించి దేశపు ముఖ్యపరిస్థితుల యందు ఉత్పత్తి అయ ప్రధమముగా సాగించి ద్వారా ప్రజా మరియు సైనికావసరముల తోడ్పడవలయునని యీ కమిటీవారు జిల్లా అధికారులను మరియు ప్రభుత్వమును కోరుచున్నారు.

ఇట్లు
పెండ్యాల సత్యనారాయణ శర్మ
కార్యదర్శి

వరంగల్ లేబర్ పార్టీ

(స్వ-వి)

ఇచ్చట లేబర్ పార్టీ స్థాపించబడినందున ఆ సుగుణ గిరిని హరిలాల్ ౧౨౧౦౦ మందికి పైగా ఇబ్బందులు పడుచున్నారు. కొలువుల పోలు కూడా మిగతా గిరిని ఐ నష్టపడిరి. అనుభవజ్ఞులు కనుగొనము గమనించుచున్నాము.

ప్రకటన

ఇందుమూలముగ సమస్తజనులకు తెలియపరుచుటయేమనగా రాచమళ్ళ బాలమ్మ జవుజేరా చమళ్ళ గంగయ్య నివాసస్థలము గంగాపురము జాగీరుహలి మొదలగు మహబూబునగరము గారు నా మోశిల్లు ఆయిన రాచమళ్ళ కిష్టయ్య వల్లుముల్లయ్య వరా చమళ్ళ ఈశ్వరయ్య పల్లు చంద్రయ్య సాహుకార్లు గారి సమస్తలం గంగాపురం జాగీరు గార్లను నష్టపరచు ముద్దేశముతో పరిసమిష్టి కుటుంబపు ఆస్తిని విక్రయించుటకును, రహస్య గిర్వీ మొదలగు మార్గముల ద్వారా ఆధారపరచుకొనుటకును ప్రయత్నించుచున్నది. రాచమళ్ళ బాలమ్మ యొక్క హైసియతు లేదనుటయు హిందూ సమిష్టి కుటుంబపు విభాగమునకు మాత్రమేయగుటచే న్యాయశాస్త్రముల ప్రకారము మినహా ఏ విధమైన ఆస్తిని కాని అన్యాక్రాంతము చేయుటకు అధికారము లేదు. ఇతరులు హైకోర్టు గారు ఈ ఆస్తిని ౧౩౫౨ ఫ. నాకు వ్రాసియిచ్చిన యధాకారునాకు ద్వారా మీ కే రాచమళ్ళ గంగయ్యగారి యీ ఆస్తిపై వదిలించిన సామాన్యులు వదిలిన వస్తు ఒప్పందాయినది– కావున సంబంధము గల సర్వజనులకు తెలియపరుచుటకేమనగా రాచమళ్ళ బాలమ్మగారు వ్రాసియిచ్చిన దస్తావేజు చెల్లనేరదు, అసత్యమైనవి మరియు అన్యాక్రాంత మొనర్చినా యీ పరిస్థితిలో ఆస్తిని స్వీకరించినచో దానియొక్క శాసనయుతమైన కార్యవ్యయాన్ని అట్టివారిపైననే మోపగలము. ఈ విషయము తెలియపరచుచున్నాము.

ఇట్లు
సందగిరి వెంకటరావు
బి.ఏ.ఎల్.ఎల్.బి. హైకోర్టు వకీలు
౧౨ షెహరు ౧౩౫౨ ఫ. మహబూబునగరం

బుడ్డా వేంగళరెడ్డి

(౨) — సు. ప్ర.

[illegible]

ఉత్తరాది ఉయ్యాలవాడలో
ఉన్నది ధర్మము చూడరయా.
నేటికి బుడ్డా వేంగళరెడ్డి
పెద్ద ప్రభువని తెలియరయా.

[illegible]

సరిహద్దు శాసనసభ
కాంగ్రెసు బహిష్కారము

సరిహద్దురాష్ట్రపు శాసనసభయగు అసెంబ్లీ ఆగస్టు ౧౧వ తేదీన సమావేశమాయెనపుడు శ్రీ ఔరంగజేబుఖాను నాయకత్వమున ప్రధానిత్వమున ఏర్పడిన మంత్రివర్గము యొక్క బలము ముస్లింలీగు కాంగ్రెసుపార్టీలవారి మధ్యనున్నదని పరీక్షచేయుటకు వేరు వేరు సూచనలను పెట్టుకొని యుండగా, కాంగ్రెసు పార్టీవారు సమావేశమునకు పోకుండుటకు నిశ్చయించిరి. మొత్తము ౫౦ మంది సభ్యులుగల అసెంబ్లీలో ౨౧ మంది కాంగ్రెసుపార్టీవారలు కాని ఆ ౨౧ మంది లో ౧౦ మంది జైళ్ళలోనున్నారు. వారలను అసెంబ్లీసమావేశములో పాల్గొనుటకొరకు విడిపించవలెనని డాక్టర్ ఖాన్ సాహెబ్ గారు ఆగస్టు ౧౦ తేదీన సరిహద్దురాష్ట్రపు గవర్నరును దర్శించి మాట్లాడివచ్చిన తర్వాత కాంగ్రెసు పార్టీవారు అసెంబ్లీసమావేశమునకు పోరాదని తీర్మానము చేయబడెను.

అసెంబ్లీయొక్క డిప్యూటీస్పీకరు అసెంబ్లీయొక్క స్పీకరుగ నుండుటకు సూచించిన కాంగ్రెసు అభ్యర్థి పేరుగల పత్రము నిరాకరించబడినందువల్ల అడిప్యూటీస్పీకరుగారు తమ రాజీనామా నిచ్చినారు.

నాసికలో ముగ్గురు స్త్రీలు అరెస్టు

నాసిక, ఆగస్టు ౧౨

మహాదేవదేశాయిగారి మొదటి సాంవత్సరిక మృతాహస్సుఅని ఊరేగింపునొకదానిని జరిపినందుకు ప్రైవ్యవక్తాగారిపత్నియు, పోతక్కగారిపత్నియు అరెస్టుచేయబడినారు.

ప్రభాతభేరిని జరిపినందుకు శ్రీమతి కుల్కర్ణి అను విద్యార్థిని అరెస్టుచేయబడినది.

(యు-ప్రె)

పారిపోయినవాడు లొంగిపోవుట

బెజవాడ, ఆగస్టు ౧౨

ఆస్సాంలో ప్రసిద్ధుడైన కాంగ్రెసువర్కరు అగుజ్యోతిప్రసాద అగర్వాలా కొన్ని నెలలక్రింద జైలునుండి తప్పించుకొనిపోయెను. ఆయన ఇప్పుడు స్వయంగా వచ్చి తేజ్పూరు పోలీసులకు లొంగిపోయినారు. అనారోగ్య కారణముచే ఆయనను వదలి ఇంటనుంచుటకై వదలిపెట్టినారు.

(యు-ప్రె)

చర్చిల్-రూజ్వెల్టు
ఆలోచనలలో
ఇండియా సమస్య

రూజ్వెల్టుపై అమెరికనుముఖ్యులఒత్తిడి

'అమెరికా యిండియాలీగు'అను సంస్థవారు రూజ్వెల్టుగారికి ఒక లేఖవ్రాసినారని జాని హేయిన్సు, డా-సెంగు, శాస్త్రీయ్యరుసనీ, బాయియాకీవరు, మిస్ పెరల్ బక్కు గారల సంతకములున్నవి. ఆలేఖ యందు క్విబెకువద్ద జరుగబోవు సమావేశములో [రూజ్వెల్టు, చర్చిలుగారల] ఇండియా సమస్యను చర్చించవలెననియు ఒక సూచన రూజ్వెల్టుగారికి చేయబడినది.

…చందా వివరాలు
సంవత్సరము చందా 8 పలి పూసాయలు
ఆరు నెలలకు „ 3-౦౦-౦ „
బ్రిటిషిండియాలో సంవత్సరానికి కల్దారు
విడి ప్రతిక ౦-౧-౨
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions.
BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No. 2] *Published on every Monday and Thursday Hyderabad Dn* | 26—8—1943

కలకత్తావీథులలో తిండిలేని జనుల ఘోరావస్థలు

కలకత్తానగరమునందలి వీథులలో తిండిలేక చచ్చిపడి ఘోరావస్థలు నను భవించుచున్న [illegible] దినమును గడపుచుండగా అట్టివారిని రక్షించుటకు [illegible] ఏర్పాటు చేయబడుచున్నవి.

ఆగస్టు [illegible] లనగా మయ వీథులలో నుండి ఆహారము లేనికారణమున రోగగ్రస్తులైన వారలు [illegible] ఆస్పత్రులలో చేర్చబడిరి. వారలలో కొందరు స్త్రీలు, పనివారలు ఆస్పత్రికి పోవు మార్గమందే మరణించిరి. ఆగష్టు [illegible] తేదినుండి ఈదినము కలకత్తావీథులనుండి ఆగస్టు [illegible] తేదివరకు మొత్తము [illegible] ఆస్పత్రుల లో చేర్చబడిరి. వారలలో [illegible] మంది మరణించిరి. ఆగస్టు [illegible] తేదీన ఆనగరములనుండి [illegible] మంది క్షుద్బాధితరోగులు ఆస్పత్రులలో చేర్చబడగా, వారిలో [illegible] మంది మరణించిరి. ఆగస్టు [illegible] తేదీన [illegible] ఆస్పత్రులలో చేర్చబడిరి. [illegible]

[illegible] పెన్నవలకు లెక్కలను అందచేయుటకై వ్యవస్థ చేయవలసినదని [illegible] తీర్మానించినారు. [illegible] విన్నవించవలెనని తీర్మానము చేసిరి.

[illegible] కలకత్తానగర పోలీసు కమీషనరు అనుమతి చింపా రులేశవములను సాధ్యమైనంత తొందరగా వీథులనుంచి తీసివేయుటకు ఏర్పాటులను చేయుంచి నట్లుతెలుపు తెలియచేసినారనియు, మరియు వీథులలో దిక్కులేక్క వదలివేయబడిన శిశువుల సంఖ్య హెచ్చుచున్నదని తెలియచేసినారనియు, ఈశిశువులు పోషించ శక్తి లేని తల్లిదండ్రులచే వదలబడిన వారలైయుం డవచ్చునని [illegible]

[illegible]

పరికటన

క్యాబిల్ అయిరెం [illegible] క్రూడాయిల్ యింజన్ అమ్మ మునకు సిద్ధముగానున్నది. వివరములకు —
[illegible] పోస్టు, [illegible] వ్రాసెది

బెంగాలు క్షుద్బాధితులకు పంజాబు సహాయ వాగ్దానము

[illegible] ఆగష్టు [illegible] అఖిలభారత హిందూమహాసభ యొక్క కార్యవర్గములో సభ్యులగు కేశవ చంద్రగారు ఆ మహాసభయొక్క అధ్యక్షులను చేయవలసినదని చేయుచున్న డాక్టర్ శ్యామప్రసాద ముఖర్జీగారికి పంపిన ఒక టెలిగ్రాములో బెంగాలు రాష్ట్రమునందు ఆహారము లేక, కరువు వల్లను బాధ అనుభవించుచు [illegible] హిందూ స్త్రీలకును, శిశువులకును మంచి వసతి ఏర్పాటుచేసి రక్షించుటకై పలుకుబడిగల ఒక హిందూసంఘము ఏర్పాటు చేయబడుచున్నదనియు, దానికి ముఖర్జీగారు తగినసహాయము చేయవలెనని యు, తాము ధనమును, వాలంటీర్లను ఇచ్చి అనాథ శరణాలయములను రక్షణశిబిరములను, బెంగాలు వెలుపల ఏర్పాటుచేసెదమనియు తెలిపినారు.

పంజాబు ఆర్యప్రాదేశిక ప్రతినిధిసభయొక్క అధ్యక్షులగు లాలాఖుషాల్ చందుగారు ముఖర్జీ గారికి పంపించిన ఒక టెలిగ్రాములో తమసభవారు [illegible] అనాథశిశువులను గైకొని పోషించుటకు [illegible] సిద్ధముగ నున్నారని తెలిపినారు.

బట్టలధరల కంట్రోలు ఆజ్ఞ

ఇండియాప్రభుత్వమువారు [illegible] బట్టలధరల కంట్రోలు నియమావళిప్రకారము [illegible] ఆజ్ఞచేసినారు. [illegible]

[illegible] "గ్రేడ్ మల్లుక్లాత్" [illegible]

హిందూ పత్రికపని అపహరణము

పెషావర్, ఆగష్టు [illegible] సోమవారము సాయంకాలము పెషావరుకు ఉత్తరమున సుమారు 2 మైళ్ళదూరములో సర్హద్ హిందూ [illegible] చంద్ అను పత్రికను అపహరించబడినాడు.

ప్రకటన

చాలామంచి స్థితిలోనున్న ఒక రెమింగ్టన్ టైప్ రైటర్ అమ్మకమునకు సిద్ధముగానున్నది. [illegible]

క్లో ఆపరేటివ్ షోరూమ్
సెంట్రల్ బ్యాంకు కెదురుగా
హైదరాబాదు దక్కన్

ZIA

క్రొత్తప్రధాని బెదరింపు!

పూర్వము సరిహద్దురాష్ట్రపు కాంగ్రెసుమంత్రివర్గమందు ఆర్థికమంత్రిగనుండిన [illegible] గాంధిగారు ఒక ప్రకటనలో ఇప్పటి ప్రధానియగు సర్దార్ ఔరంగజేబుఖాన్ గారు అల్పసంఖ్యాక హిందువులను గురించి చేసిన బెదరింపునకు సమాధానమిచ్చినారు.

"సర్దార్ ఔరంగజేబుఖాన్ గారు ఇటీవలఒక బహిరంగోపన్యాసమందు సరిహద్దురాష్ట్రపు హిందువులను [illegible] బెదరించినారు [illegible] సరిహద్దురాష్ట్రములోను, మొత్తము ఇండియాలోను హిందూ, ముసల్మాను, సిక్కు జాతీయాభిమానుల [illegible] ఖాన్ గారు జ్ఞాపకముంచుకొనవలెను. [illegible] ఆశ్చర్యకరము కాదు.

ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ ఎష్యూరెన్సు కంపెనీ ఏమిటెడ్

పైకంపెనీ యొక్క [illegible] సంవత్సరపు నివేదిక మావద్దకువచ్చినది. దానిని పరిశీలింపగా యీసంవత్సరము యుద్ధకారణమున పెక్కు అననుకూల పరిస్థితులేర్పడినను, క్రొత్తగా [illegible] విలువగల [illegible] పాలసీలు జారీచేయబడినవి. [illegible]

మంగళవారం సాయంకాలము [illegible] రాజాబహద్దరు [illegible] రామారెడ్డి [illegible] రాజాబహద్దరుగారిపేర ఒక భవనం ఆంధ్రుల యుపయోగార్థము కట్టించవలెను. [illegible] మంత్రరావుగారిని ఆంధ్రప్రోత్సాహులని పిలువవలెను. సభాంతమములో [illegible] గారు [illegible] 500 రూపాయీలును, [illegible] రూపాయీలును ఇచ్చుటకు వాగ్దానంచేసినది సభలో తెలిసినది.

అత్యవసరము

పదివేల రూపాయిలు నుండి [illegible] లక్షల రూపాయిల విలువగల పెద్దపెద్ద బంగ్లాలు, తోటలు మరియు భూములు కావలెను.

క్లో ఆపరేటివ్ షోరూమ్
సెంట్రల్ బ్యాంకు కెదురుగా
హైదరాబాదు దక్కన్.

"ZIA"

మాల్వీబహద్దరుఖాన్ గారు కాశ్మీరు నుండి బయటికి వెళ్ళగొట్టబడినతర్వాత [illegible] దినాలవరకు ఎక్కడఉన్నాడో తెలియలేదని పత్రికలలో వ్రాసిరి-మొన్న టిదినం అతడు రావల్పిండిలో యున్నట్లు నివసించి హైదరాబాదునకు ప్రయాణమైనాడని పత్రికలలో వార్త వచ్చినది-

నేటిరాత్రి



శివుని ఆత్మలింగం సాధించితెస్తానని శపథంచేయుట- అట్టి ప్రతినను భంగము చేయుటకుగాను తంటాలు మారియగు నారదుని ప్రయత్నము" భంగపరచు "శివశక్తి" "శివభక్తి"- ఈ రెంటిలో ఏది బలవత్తరమో చూస్తానని మరల రావణుడు పట్టు బట్టుట- రావణుడు ఘోర తపస్సు చేయుట- లింగమును బడయుట- మరల నారదుడు విఘ్నేశ్వరుని వలన భంగము చేయించుట — చూడండి.

భూకైలాస్

ప్రఖ్యాత నటీ నటవర్గము — యం వి సుబ్బయ్య నాయుడు, మాస్టర్ విశ్వం, ఆర్, నాగేంద్రరావు, రామప్రోలు సుబ్రహ్మణ్యం, లక్ష్మిబాయి, హైమావతి, నరసింహం కమలాబాయి మొదలగువారు.

28 ఆగష్టు శనివారము నుండి "రైతుబిడ్డ" రానున్నది
సూర్యకుమారి, పి. రాఘవ నటించినారు.

రాయల్ సినిమా
సుల్తాన్ బజారు, హైదరాబాదు
రేట్లు—పురుషులు రూ: 1-8-0, 1-0-0, అ: 10, 6, 4.
స్త్రీలు—అణాలు 10, 6, 4.

మీయొక్క అవసరమునకు తగిన ప్రతివస్తువు మావద్దికి తెచ్చిన యెక్కువధరకు అమ్ముడుము

వెలగలనగలనుండి మొదలుకొని యింటియొక్క ఫర్నీచర్, గాజు మరియు చీనీగిన్నెలు, ఏనుగదంతముచే చేయబడిన వింతవస్తువులు, మోటర్లు, సైకిళ్లు, రేడియోలు, గ్రామఫోనులు, టైపురైటింగ్ మిషిన్లు, గడియారములు, లోహము మరియు ఉక్కుతో చేయబడిన త్రిజోరీలు, అల్మారీలు, యింటికి కావలసిన ప్రతిచేతి వస్తువులు, మంచి మంచి ఫోటోలు, ఇవిగాక మీరు అమ్మదలచిన ప్రతివస్తువు మాదగ్గరకు పంపండి వాటిని మేము మాషోరూంలో వాటిని ఆకర్షణీయముగా అమర్చి ఎక్కువధరలకు అమ్ముటకు సన్నాహమిస్తాము. మాషోరూమును మీ సేవ చేయుటకై అవకాశమివ్వండి

క్లో ఆపరేటివ్ షోరూం

సెంట్రల్ బ్యాంకు కెదురుగా — సాగర్ విలాస్ చౌపాయి
హైదరాబాదు దక్కన్ — బొంబాయి

ZIA

బసచేయుటకు
డి రాయల్ హోటల్
ఫోన్ నం: 3162 — హైదరాబాదు దక్కన్
Khan and Sons

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B.A., B.L.